# శ్రీ ఆనంద ఆశ్రమంలో మార్గశిర శుద్ధ పౌర్ణమి సందర్భంగా శ్రీ కాశి నాయన ఆరాధన మహోత్సవం కార్యక్రమం

జనసముద్రం న్యూస్ దొనకొండ ప్రతినిధి
విరాట్ నగర్ లో గల ఆనంద్ ఆశ్రమంలో మార్గశిర శుద్ధ పౌర్ణమి సందర్భంగా శ్రీ కాశీనాయన ఆరాధన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఆశ్రమ ప్రధాన అర్చకులు శ్రీ మణి బాబు శర్మ తెల్లవారుజామున 5 గంటల నుండి స్వామివారికి పంచామృత అభిషేకాలు ప్రత్యేక అలంకరణలు చేసి గురుదత్త అష్టోత్తర శతనామావళి పూజలు సోడా శోభచార పూజలు నిర్వహించి మహా నైవేద్యం సమర్పించి మంగళ హారతులు ఇచ్చి తీర్థ ప్రసాదాలు అందజేశారు కాశి నాయన విగ్రహ దాతలు ఇళ్ల చెరువు గ్రామ వాస్తవ్యులు శ్రీ సాధం రామయ్య కుటుంబ సభ్యులు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించగా పెద్దన్నపాలెం గ్రామ వాస్తవ్యులు





సింగిరెడ్డి గాల్ రెడ్డి దంపతులు వచ్చిన భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా శ్రీ భైరవానంద స్వామి అన్ని ఏర్పాట్లు చేశారు ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో భక్తులు పాల్గొనడం జరిగింది

# ప్రమాదవశాత్తు స్కూల్ వ్యాన్ దగ్ధం

(జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి)
ప్రమాదవశాత్తు స్కూల్ వ్యాన్ అగ్ని ప్రమాదానికి గురై దగ్ధమయింది. కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణంలోని మౌంటసరి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో నాలుగు వ్యాన్లు పార్కింగ్ చేయగా అందులో ఒక వ్యాను దగ్ధమవుతుండగా పక్క వారు స్కూలు యజమానికి సమాచారం ఇవ్వడంతో వారు స్కూలుకి చేరుకొని ఫైర్ సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో ఘటన స్థలం చేరుకొని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ఆదివారం సెలవు దినం కావడంతో స్కూల్లో, వ్యాన్లో పిల్లలు ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. పాఠశాల హెడ్ మాస్టర్ గీతా సాజు ఫిర్యాదు మేరకు కేసు



నమోదు చేసుకొని సిసి ఆధారంగా దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ సీఐ తిరుమల్ గౌడ్ తెలిపారు.

# పుస్తె మెట్టలు అందజేత

జనసముద్రం న్యూస్ చిన్న శంకరంపేట్ మండలం
డిసెంబర్ 15 మెదక్ జిల్లా
చిన్న శంకరం పేట మండలం గజగట్లపల్లి గ్రామానికి చెందిన తుమ్మల నిర్మల, శ్రీనివాసుల కుమార్తె శ్రావణి వివాహం ఆదివారం జరగగా సూరారం గ్రామానికి చెందినరవి పుస్తే మెట్టలను అందించారు. కార్యక్రమంలో బండారు భూషణం పసుల వెంకట్ శ్రీనివాస్ పోచయ్య తదిరాలు పాల్గొన్నారు..



# వెల్దుర్తి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎల్ ఎస్ డి జి లో భాగంగా జరుగుతున్న శిక్షణ తరగతులు : ఎంపీడీవో ప్రసాదరావు

జనసముద్రం న్యూస్, వెల్దుర్తి, డిసెంబర్ 15.
జిల్లా ప్రజా పరిషత్ గుంటూరు వారి ఆదేశాల మేరకు స్థానికీకరణ, సుస్థిరాభివృద్ధి లక్ష్యాల్లో భాగంగా 9 థీమ్స్ సాధించుటకు వెల్దుర్తి మండల పరిషత్ పరిధిలోని అందరూ మండల స్థాయి అధికారులు, సర్పంచులు, పంచాయతీకార్యదర్శులుమరియుఅందరూ సచివాలయం సిబ్బంది 16.12.24 నుండి 19.12.2024 వరకు రెండు బ్యాచ్లుగా మండల స్థాయి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించుట జరుగుతుందని, అందరూ హాజరు కావాలని వెల్దుర్తి మండల ఎంపీడీవో ప్రసాదరావు ఆదేశించారు.




Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram